విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 18, ఏప్రిల్ 2025 | 8 పేజీలు

రెవెన్యూ సమస్యలపై తహశీల్దార్‌లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

ప్రభుత్వ భూములను పరిరక్షించండి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

2లో

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్

పనితీరు భేష్

కితాబిచ్చిన 16వ ఆర్థిక కమిషన్ బృందం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తూకివాకంలోని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ (చెత్త నుండి సంపద కేంద్రం) పనితీరు బాగుందని 16వ ఆర్థిక కమిషన్ బృందం కితాబిచ్చారు. గురువారం తూకివాకం నందు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ (చెత్త నుండి సంపద కేంద్రం)ను పరిశీలించిన 16వ ఆర్థిక కమిషన్ బృంద సభ్యులు రిత్విక్ పాండే, అన్నే జార్జ్ మ్యాథ్యూ, కేకే మిశ్రా, అభయ్ మీనన్, ఆదిత్య పంత్, అమృత తదితర సభ్యులు పరిశీలించగా సదరు ప్లాంట్ నందు ఘన వ్యర్థాల నిర్వహణ, తడి చెత్త నిర్వహణ కంపోస్టు, బయో మెథనైజేశన్ ప్లాంట్, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ తదితర యూనిట్ల గురించి ప్రిన్సిపాల్ సెక్రటరీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సురేష్ కుమార్, జే.నివాస్, తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య పలు అంశాలు వివరించారు. ఈ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా సుస్థిర వ్యవస్థ ఏర్పాటుతో చెత్త నుండి సంపద తయారీ విధానంపై వివరించారు. తిరుపతి నగరంలో సేకరించిన తడి, పొడి చెత్త ద్వారా ఏర్పడిన పొడి చెత్త నిర్వహణ చేస్తారని,

2లో

టీటీడీ గోశాలపై రాజకీయ

రగడ

రోడ్డుపై పడుకొని భూమన నిరసన

గోశాలలో కూటమి ఎమ్మెల్యేలు.. సవాళ్లు, ప్రతిసవాళ్లు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతిలోని టీటీడీ ఎస్వీ గోశాలలో ఆవుల మృతిపై వైసీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఆరోపణలను కూటమి నేతలు, టీటీడీ తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలోనే కూటమి నేతలు, భూమన కరుణాకర్‌రెడ్డిల మధ్య సవాళు, ప్రతి సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గురువారం రోజున గోశాల వద్దకు రావాలని టీడీపీ నేతలు భూమనకు సవాలు విసిరింది. అయితే గురువారం ఉదయం తాను ఎస్వీ గోశాల వద్దకు వస్తున్నానని, అక్కడ కలుద్దామని భూమన కరుణాకర్ రెడ్డి ప్రతిసవాల్ విసిరారు. ఈ క్రమంలోనే గత రాత్రి నుంచి తిరుపతిలో టెన్షన్ వాతావరణం నెలకొంది. అయితే ఈ క్రమంలోనే గురువారం ఉదయం ఎస్వీ గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, కలికిరి మురళి మోహన్, షాజహాన్ భాషా, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆరణి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు. భూమన అసత్య ఆరోపణలు చేయడం సరికాదని... గోశాలకు వస్తే అసలు వాస్తవాలు ఏమిటో తాము చూపిస్తామని చెప్పారు. ఈ క్రమంలోనే కూటమి నేతలు భూమన కరుణాకర్ రెడ్డికి ఫోన్ చేసి... పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని ఆయనను కోరారు. అలా అయితే పోలీసులతో మాట్లాడి తాము ఎస్కార్ట్ పంపిస్తామని బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తాను ఎస్వీ గోశాల వద్దకు వస్తానని భూమన వారితో చెప్పారు. ఈ క్రమంలోనే పోలీసులు అక్కడ కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు. మరోవైపు భూమన కరుణాకర్ రెడ్డి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఈ క్రమంలోనే భూమన కరుణాకర్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేసినట్టుగా వైసీపీ వర్గాలు తెలిపాయి. భూమన కరుణాకర్ రెడ్డిని ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను తిరుపతి పోలీసులు ఖండించారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ...

2లో

కొత్తింటి కల సాకారం ఎప్పుడో...?

- జిల్లాలో 39,257 దరఖాస్తులు

- మంజూరు కోసం ఎదురుచూపులు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సుమారు 10నెలలు కావస్తున్నా సొంతింటి కల సాకారం కు నోచుకోలేదని విమర్శలు వస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల నుంచి 35,749 దరఖాస్తులు రాగా, మున్సిపాలిటీల నుంచి 3,509 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. అంటే 39258 మంది ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పిఎంఈవై 2.0 పథకం కింద లబ్ధిదారులను గుర్తించి ఆన్లైన్‌లో పొందుపరచాలని సూచించింది. అయితే పూర్తిస్థాయిలో మంజూరుకు నోచుకోవడానికి ఆలస్యం అవుతోందని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ఇదే విషయం పై దరఖాస్తు దారులకు క్షేత్ర స్థాయిలో సరైన క్లారిటీ లేక చక్కర్లు కొడుతున్నారు. మండల స్థాయిలో కొన్ని చోట్ల సరైన అవగాహన లేక ఇంటి నిర్మాణం అనుమతుల కోసం లబ్ధిదారులు రాజకీయ నేతల వద్ద ప్రదక్షిణలు చేస్తున్నట్లు చెబుతున్నారు. దరఖాస్తులు స్వీకరించిన అధికార యంత్రాంగం లబ్ధిదారులకు ఆయా మండల పరిధిలో మంజూరు కు సంబంధించి సరైన అవగాహన కల్పించాల్సి ఉందని వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం పక్కా ఇళ్లు కోసం చేసుకున్న దరఖాస్తుదారులకు ఇళ్ల నిర్మాణాల మంజూరు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పక్కా ఇళ్లు లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పక్కాఇళ్ల నిర్మాణాల మంజూరు కోసం చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఇదే విషయమై హౌసింగ్ పిడీ వివరణ కోరగా దరఖాస్తుదారులకు పక్కా ఇళ్లు నిర్మాణాలకు పూర్తిస్థాయిలో త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎస్‌టి గర్భిణీ యువతి పై లైంగికదాడి

పోలీసుస్టేషన్లో పిర్యాదు చేసిన భాధితులు

యువతి తండ్రి మరియు భర్త పై దౌర్జన్యం

యువతి తండ్రికి గాయాలు

విశాలాంధ్ర–చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం, చిల్లకూరు మండలం, యేరూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన కాలనీలోని ఒక ఎస్ టి మహిళ తన భర్త మొగిలిగుంట వెంకటేశ్వర్లు తో కలసి నివాసం ఉంటున్నారు. వీరిద్దరికి నాలుగు సంవత్సరాల వయస్సు కలిగిన కుమారుడు ఉండగా, ప్రస్తుతం గర్భవతి. భర్త లేని సమయంలో మంగళవారం రాత్రి తిరుమలశెట్టి మాస్ అని పిలవబడే యువకుడు, వివాహిత, ఎస్‌టి మహిళ, గర్భవతి పై లైంగిక దాడికి పాల్పడ్డాడు. మహిళ కేకలు విన్న ఇరుగుపొరుగు వారు రావడంతో లైంగిక దాడికి పాల్పడిన యువకుడు పారిపోవడం జరిగింది అని స్థానికుల కథనం. బుధవారం చిల్లకూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గురువారం సాయంత్రం లైంగికదాడికి పాల్పడిన యువకుడు మరొకరు కలసి భాదితురాలి తండ్రి మరియు భర్త పై దౌర్జనానికి పొల్పడ్డారు. భాదితురాలి తండ్రికి తీవ్ర గాయాలయ్యాయి. మళ్లీ కూడా కొడతామని హెచ్చరించి దాడిలొ పాల్గొన్న ఇద్దరూ వెళ్లి పోయారని భాధితులు తెలిపారు. సంభందించిన అధికారులు సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని తమను కాపాడి న్యాయం చేయాలని భాధితులు కోరుతున్నారు.

చెర్లోపల్లి సర్పంచ్ బొల్లినేని సుభాషిణికి పంచాయతీ రాజ్ కమిషనర్ అభినందనలు

విశాలాంధ్ర–తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి పంచాయతీ పరిధిలో చేసిన అభివృద్ధి పనులను మిగతా పంచాయతీల వారికి చూపించి ఆదర్శంగా తీసుకునేలా చూడాలని అధికారులకు రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ సూచించారు. చెర్లోపల్లి సర్పంచ్ బొల్లినేని సుభాషిణి ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదర్శ పంచాయతీ అవార్డును దక్కించుకోవడంతో ఆ పంచాయతీని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ గురువారం సందర్శించారు.చెర్లోపల్లి పంచాయతీ కార్యాలయంను సందర్శించిన ఆయనకు సర్పంచ్ సుభాషిణి సాదర స్వాగతం పలికారు.అనంతరం గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు,ప్రజలకు అందించిన సేవల గురించి ఫొటోలు ఆధారంగా ఆయనకు వివరించారు. అనంతరం పంచాయతీ శాశ్వత ఆదాయానికి తీసుకున్న నిర్ణయాలు,పూర్తి చేసిన పనుల గురించి తెలుసుకున్న ఆయన సర్పంచ్‌ను అభినందించారు. అలాగే పంచాయతీ కార్యాలయంతో పాటు అక్కడ నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను, పంచాయితీలో భూగర్భ డ్రైనేజీ పనులు, సీసీ రోడ్లు నిర్మాణం వంటి పనులను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో ఆయన వెంట జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, డీపీవో సుశీలాదేవి, డీఎల్‌పీవో సురేష్‌నాయుడు, ఎంపీడీవోలు రామచంద్ర, రమేష్‌లతో పాటు స్థానిక పంచాయతీ కార్యదర్శి సుజాత, పంచాయితీ సిబ్బంది వున్నారు.

రెవెన్యూ సమస్యలపై తహశీల్దార్‌లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

ప్రభుత్వ భూములను పరిరక్షించండి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర–చిత్తూరు: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తహశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం పై జిల్లా కలెక్టర్ జే సి జి.విద్యాధరి, డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్ లతో కలసి ఆర్ డి ఓ లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్‌లు, తదితరులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లు అధిక ప్రాధాన్యత ఇవ్వాలనన్నారు,ప్రభుత్వ భూములను పరిరక్షించాలని తెలిపారు. మ్యుటేషన్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. పట్టా లేని భూమికి అనుభవ పత్రం కలిగిన వారికి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం.30ని తీసుకువచ్చిందని, ఈ ఉత్తర్వుల ద్వారా పట్టాలేని భూములను డిసెంబర్ 2025 లోపు క్రమబద్దీకరణకు ప్రజలకు అవకాశం కల్పించిందన్నారు. దీని పై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో ఆర్‌ఓఆర్ సమస్యలు అధికంగా ఉన్నాయని, వీటి పరిష్కారానికి ఆర్డిఓ లు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆర్డిఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వారికి కేటాయించిన మండలాలలో భూ అలినేషన్, అసైన్మెంట్ భూమి, రెగ్యులరైజేషన్, ఆర్‌ఓఆర్, 22 ఏ వెబ్ లాండింగ్, రీసర్వే సమస్యలను గుర్తించాలని ఆదేశించారు. తహశీల్దార్ లు వారి పరిధిలో గల గ్రామాల వారీగా సంబంధిత వి ఆర్ ఓ లతో వెబ్ ల్యాండ్ కరక్షన్ లు, రెవెన్యూ సంబంధిత సమస్యల పై సమీక్షలు నిర్వహించడం ద్వారా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. వెబ్ ల్యాండింగ్ కరక్షన్ లు చేసే సమయంలో తహశీల్దార్‌లు రికార్డులను పరిశీలించడంతో పాటు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం చర్యలు చేపట్టాలన్నారు. రీ సర్వే పురోగతికి సంబంధించి విఆర్‌ఓ లు, విలేజ్ సర్వేయర్ లతో తరచూ సమీక్షలు నిర్వహించాలన్నారు. ఈ వర్క్ షాపులో చిత్తూరు, పలమనేరు, నగరి, కుప్పం, ఆర్డిఓ లు శ్రీనివాసులు, భవానీ, భవానీ శంకరీ, శ్రీనివాసులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

ప్రశాతంగా పూతలపట్టు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర–పూతలపట్టు: పూతలపట్టు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈరోజు 17వ తేదీ గురువారం ఉదయం 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ బి.కుమారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునకు జడ్పిటిసి జి.దేవికి మండల ఉపాధ్యక్షులు ఇద్దరు మండల అభివృద్ధి అధికారి విఆర్ నాగరాజా ఎంపీటీసీలు సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు. వివిధ సభ్యులు అడిగిన సమస్యలకు అధికారులు సమాధానం ఇవ్వడం జరిగినది.

పనితీరు భేష్

(మొదటి పేజీ తరువాయి) ఇందులో వచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలు తదితరాలను ప్రాసెసింగ్ చేసి సిమెంట్ ఫ్యాక్టరీలకు విక్రయిస్తారని, తడిచెత్తను నిర్వహణ చేసి కంపోస్టు ఎరువుగా మార్చి రైతులకు, ఉద్యానవనాలకు విక్రయిస్తారని, ఇక మార్కెట్ నుండి వెలువడే వ్యర్థాలు, హోటల్స్ నుండి సేకరించిన వ్యర్థాలను నిర్వహణ చేసి వంటగ్యాస్ ను ఉత్పత్తి చేసి విక్రయించడం జరుగుతుందని తెలిపారు. నగరంలో ప్రతిరోజూ ఉత్పతి అయ్యే సుమారు 25 టన్నుల భవన నిర్మాణ వ్యర్థాలను నిర్వహణ చేసి ఆరు రకాలుగా గుల్ల, ఇసుకగా మారుస్తారని, ఇలా ఉత్పతి అయిన ఇసుక, గుల్లతో పేవర్స్ తయారు చేస్తారని తెలిపారు. ప్రతిరోజూ తడి చెత్త 150 టన్నులు, 75 టన్నులు పొడి చెత్త నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ట్రీటెడ్ వేస్ట్ నీటిని పరిశ్రమలకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టిటిడి గోశాలపై రాజకీయ రగడ

(మొదటి పేజీ తరువాయి) ప్రజాప్రతినిధులు రావచ్చని చెప్పామని తెలిపారు. అయితే కొద్దిమంది మాత్రమే రావొచ్చని స్పష్టం చేశారు. భూమన కరుణాకర్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయలేదని... పోలీసులు ఎక్కడా కూడా దురుసుగా ప్రవర్తించలేదని తెలిపారు. లా అండ్ ఆర్డర్ నేపథ్యంలో కార్యకర్తలు లేకుండా ఒక్కరే రావాలని సూచించినట్టుగా చెప్పారు. భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపీ గురుమూర్తిలను ఎస్వీ గోశాలకు వెళ్లేందుకు అనుమతిస్తామని తెలిపారు. అయితే అధికార పార్టీకి సంబంధించి కూడా కొందరు నేతలను ఎస్వీ గోశాల వద్దకు అనుమతించామని తెలిపారు.టీటీడీ గోశాల వద్దకు వైసీపీ ఎంపీ గురుమూర్తి చేరుకున్నారు.అయితే గురుమూర్తి కార్యకర్తల హడావుడి లేకుండా అక్కడికి రావడంతో ఆయనను పోలీసులు లోనికి అనుమతించారు.దీంతో గురుమూర్తి లోనికి వచ్చి కూటమి ఎమ్మెల్యేలను కలిశారు.ఈ క్రమంలోనే కూటమి ఎమ్మెల్యేలకు, వైసీపీ ఎంపీ గురుమూర్తిలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.దీంతో గురుమూర్తి గొడవ చేసేందుకే వచ్చారా? అని కూటమి నేతలు ప్రశ్నించారు.భూమన కరుణాకర్ రెడ్డి చేసిన అసత్య ఆరోపణలను నిరూపించాలని కోరారు.భూమన కరుణాకర్ రెడ్డిని గోశాలకు రమ్మని చెప్పాలని అన్నారు.ఇప్పుడు గురుమూర్తి వచ్చారని,ఆయనను ఎవరూ అడ్డుకోలేదు కదా అని కూటమి నేతలు ప్రశ్నించారు. మీడియా సాక్షిగా వైసీపీ నేతలు నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు.అంతకుముందు గోశాలకు బయల్దేరిన భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటి సీఎం నారాయణ స్వామి, వైఎస్సార్ సీపీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు.దీంతో పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై పడుకుని నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గోశాలకు వెళ్లకుండా మమ్మల్ని అడ్డుకోవడం అన్యాయం.గోవుల మృతిపై కూటమి నేతలో తలో మాట మాట్లాడుతున్నారు.నన్ను రమ్మన్న వాళ్లే అడ్డుకోవడం అన్యాయం.నేను ఒక్కడినే రావడానికి సిద్ధం.టీడీపీ నేతలు వెళ్లిపోయిన తర్వాత అనుమతి ఇస్తే ఏం లాభం.టీడీపీ నేతల ఛాలెంజ్ మీద స్పందించా.. గోశాలకు రమ్మనమని పల్లా నాగేశ్వర రావు ఛాలెంజ్ చేశారు. ఆ ఛాలెంజ్ ని స్వీకరించా.గోశాల వద్ద ఘోరాలను వెలికితీస్తామని కూటమి నేతల్లో భయం పట్టుకుంది. టీడీపీ నేతలు గోశాల వద్ద ఉన్నప్పుడే నన్ను అనుమతించాలని డిమాండ్ చేశారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకవేళ అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అగ్నిమాపక అధికారి పి.నాగార్జున రెడ్డి, సిబ్బంది తిరుమలరెడ్డి సునీల్, అమర్నాథ్, ధన శేఖర్, రాజా, మునిశేఖర్, రంజిత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి, విజయ్ కుమార్, ఎంజీఎం విద్యా సంస్థల డైరెక్టరు గుద్దూరు మయూర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గూడూరు: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎన్.ఎం.యు.ఏ నాయకులు కోరారు. గురువారం గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద ఎన్.ఎం.యు.ఏ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1/19 సర్కులను అమలు చేయాలన్నారు. ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. మహిళలకు అవసమైనప్పుడు సెలవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ అసిస్టెంట్ సెక్రటరీ అహ్మద్, రీజనల్ వైస్ ప్రెసిడెంట్ వెంకయ్య, గ్యారేజ్ సెక్రటరీ ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, రమేష్, వీరయ్య, శేఖర్, సందాని, సుధాకర్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా సంకట హర చతుర్దశి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వెలసిన అంజలి వినాయకస్వామి ఆలయంలో గురువారం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య సంకట చతుర్దశి వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అంజలి వినాయకస్వామి సన్నిధిలో ప్రత్యేక హెూమం చేశారు. అంతకు మునుపు స్వామి వారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. చివరలో పూర్ణాహుతి సమర్పించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజల్లో ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, తనిఖీ అధికారి హరి యాదవ్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరామనవమి కార్యక్రమంలో సీతా రామ సమేత, లక్ష్మణ, అంజనేయు లవారి గ్రామోత్సవం (ఫోటో 26)
విశాలాంధ్ర-దక్కిలి/వెంకటగిరి: వేంకటగిరి లోని పాత బస్టాండ్ లో శ్రీ రామ మందిరం నుండి శ్రీ రాముల వారి గ్రామోత్సవం వెంకటగిరి పుర వీదుల మేళతాళాలతో యువత సాంస్కృతిక కార్యక్రమాలతో, దేవ తల వేషధారణలతో, కోలాటాలు, కోలాహలంగా అత్యంత వైభవంగా ఊరేగింపు జరిగింది భక్తులు రాముల వారిని నేత్రానందంగా దర్శించు కోని,ప్రసాదాలు స్వీకరించారు.

వర్మ నర్సింగ్ కాలేజ్ పరిమిషన్ రద్దు చేయాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి

విశాలాంధ్ర -తిరుపతి : స్థానిక తిరుపతి లమహల్ ఎర్ర మిట్టలోని ఓ నర్సింగ్ కలశాలలో నిన్న అర్ధరాత్రి కళాశాల చైర్మన్ కళాశాల అమ్మాయిల హాస్టల్ కి లోపలికి నర్సింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న ఒక విద్యార్థిని పట్ల అసభ్యకరంగా మాట్లాడటం ఎ కాకుండా అమాయి ప్రయివేట్ పార్ట్స్ టచ్ చేయడానికి ప్రయత్నించగా గట్టిగా అరవడం తోటి విద్యార్థులు అకడికి రాగ అందరినీ అదమయించి రూమ్స్ కి వెళ్లి పడుకోమని చెప్పి అక్కడ నుంచి వెళ్ళిపోయాడు. ఇది దాదాపుగా మూడు నెలలు నుంచి ఇలాగ వ్యవహరిస్తున్నారని కనీసం అమ్మాయిల హాస్టల్ లో లేడీ వార్డెన్ గాని ప్రిన్సిపల్ గాని లేకపోవడం దారుణమన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులను ర్యాలీగా తీసుకెళ్ళి విద్యార్థిని దగ్గర నుంచి అలిపిరి సీఐ గారికి కంప్లయింట్ ఇచ్చి కఠినమైన చర్యలు తీసుకోమని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ నాయకులు ఓం రాజ్, సుబ్బు, సురేష్, మోహన్, గ్రెస్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం భాస్కరపేట పురపాలక పాఠశాల సమీపంలో అక్రమ నిర్మాణాన్ని గురువారం ఉదయం అధికారులు కూల్చివేశారు. భాస్కరపేట పురపాలక ఉన్నత పాఠశాల సమీపంలో రోడ్డు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో ఓ వ్యక్తి నకిలీ డాక్యుమెంట్లు చూపుతూ నిర్మాణం చేపట్టాడు. ఈ నిర్మాణంపై స్థానికులు కొందరు పురపాలక అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కమిషనరు బీవీ గిరికుమార్ విచారణ చేపట్టారు. ఆయన విచారణలో అక్రమ నిర్మాణమని తేలింది. దీంతో అక్రమ నిర్మాణం తొలగించాలని పట్టణ ప్రణాళిక విభాగం వారిని ఆయన ఆదేశించాడు. కమిషనరు ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారిణి వి.శారద తన సిబ్బందితో వెళ్లి అక్రమ నిర్మాణం తొలగించారు. అధికారుల నిర్ణయాన్ని పలువురు అభినందించారు.

సత్యవేడు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రామచంద్రయ్య

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా రామచంద్రయ్య ఎన్నికయ్యారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్లో సభ్యులు సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా సోమసుందరం, గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసరావు గౌరవ సలహాదారులుగా సీనియర్ పాత్రికేయులు రవి,ప్రధాన కార్యదర్శిగా సలీంభాష, సహాయ కార్యదర్శిగా అనిల్ కుమార్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

రైతు శ్రేయస్సే తెదేపా ముఖ్య ఉద్దేశం

మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్ బాషా

విశాలాంధ్ర-చంద్రగిరి: రైతు శ్రేయస్సే తెలుగు దేశం పార్టీ ముఖ్య ఉద్దేశమని రైతులకు అండగా ఉంటానని చంద్రగిరి మార్కెట్ యార్డు చైర్మన్ గా పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్న షేక్ గౌస్ బాషా తెలిపారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో నియోజకవర్గ కేంద్రం చంద్రగిరిలో మండల అధ్యక్షుడు పల్లి లేని సుబ్రహ్మణ్యం నాయుడుతో కలిసి అప్పటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా అనేక కార్యక్రమాలు చేస్తూ పార్టీ ఉనికిని కాపాడారు. ప్రస్తుత తెలుగుదేశం పార్టీ అధికారపక్ష పాలనలో కూడా అధిష్టానం ఆదేశించిన అన్ని కార్యక్రమాలను చంద్రగిరి నియోజకవర్గ కేంద్రం లో అన్నీ తానై ముందుండి కార్యక్రమాలు నిర్వహిస్తూ శాసనసభ్యులు పులివర్తి నానికి సన్నిహితుడుగా మెలుగుతున్నాడు. తెలుగుదేశం పార్టీలో కష్టించి పనిచేసిన వారికి తగిన ఫలితం ఉంటుందన్న పార్టీ పెద్దల ప్రకటనకు గౌస్ భాష నిదర్శనంగా నిలిచారు. తనపై నమ్మకంతో పార్టీ అధిష్టానానికి తన పేరును ప్రతిపాదించి తనకు చంద్రగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి రావటానికి కృషిచేసిన శాసనసభ్యులు పులివర్తి నానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలిపారు. తనను నమ్మి ఈ పదవి కేటాయించటం పై పార్టీకి ఎలాంటి మచ్చ తేకుండా రైతులు అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, సీనియర్ నాయకులు వీరంగారి రమేష్ రెడ్డి, మొక్కల కుమార్ రాజారెడ్డి, ఈశ్వరవాక శికోటీశ్వరరెడ్డి, తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ముఖ్య నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదిస్థానం తన పేరును ప్రతిపాదించినప్పటికీ శాఖాపరమైన ఉత్తర్వులు రాగానే గౌస్ బాషా పదవీ బాధ్యతలను స్వీకరించనున్నారు.

కాంగ్రెస్‌ను అణిచివేయాలని చూస్తే ప్రతిఘటన తప్పదు

సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నిరసన

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: కేంద్రంలో అధికారంలో ఉన్నామని ఇకపై తామే ఉంటామన్న బరితెగింపుతో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలని చూస్తే ప్రతిఘటన తప్పదని తిరుపతి కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇతర నాయకులపై చార్జిషీట్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తిరుపతి జిల్లా, నగర కాంగ్రెస్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలతో హెూరెత్తించారు. తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ బిజెపి అధికార బలంతో రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కి ఇష్టానుసారం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తన ఆధీనంలో ఉన్న ఈడి, సిబిఐ, ఎన్ఐఏ వంటి జాతీయ దర్యాప్తు సంస్థలను తనకు ఊడిగం చేసే సంస్థలుగా మార్చుకుంటోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలగురవం బాబు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన నేతలున్న కాంగ్రెస్ పార్టీని అక్రమ కేసులతో బెదిరించాలనుకోవడం బిజెపి మానుకోవాలన్నారు. లేని పక్షంలో జాతీయస్థాయి లో కాంగ్రెస్ మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధమవుతుందన్నారు. దేశంలో మతతత్వ పోకడలతో అశాంతిని అబద్రతను సృష్టించి ప్రజలు ప్రశాంతంగా జీవించలేని పరిస్థితులు కల్పిస్తున్నారని విమర్శించారు. పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాజాపాల్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మోడీ ప్రభుత్వం దేశభక్తి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ మతోన్మాద చర్యలకు పాల్పడుతోందన్నారు. ప్రజలను విభజించి పాలించడంలో బిజెపి, బ్రిటిష్ వారిని మించిపోతోందని ఆరోపించారు. ఇప్పటికే బిజెపికి వ్యతిరేకంగా యావత్ భారత ప్రజలు ఒక్కటవుతున్నారని త్వరలోనే ఆ పార్టీకి సరైన గుణపాఠం నేర్పిస్తారని హెచ్చరించారు. కార్మిక, కర్షక, విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కొత్త చట్టాలను తీసుకువచ్చి ప్రజాస్వామ్యంపై కొరడా ఝుళిపించడానికి బిజెపి సిద్ధమవుతుందన్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ జాతీయ నాయకుల పై కేసులు బనాయించడం జరుగుతోందన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసిహులు మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి ఒక్కటే కొనసాగాలన్నట్లుగా నియంతృత్వపు పోకడలకు పోతోందని ఆరోపించారు ప్రజాస్వామ్య దేశంలో నియంతృత్వానికి తావు లేదన్నారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలను తప్పుడు కేసులతో బెదిరించడం, ప్రతిపక్ష పార్టీల నాయకులను ప్రలోభాలకు గురిచేసి తమ పార్టీ తీర్థం పుచ్చుకునేలా చేయడం, కూటమి పేరుతో ప్రాంతీయ పార్టీలను లోబరుచుకోవడం బిజెపికే సాధ్యమవుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లోకేశ్వర్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ తలప దామోదర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు చెంగల్రాయులు, తలారి గోపి, నగర కార్యదర్శి మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు తవన్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మీడియో కోఆర్డినేటర్‌గా దుర్గాప్రసాద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ గా మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ ను నియమించారు. ఆ మేరకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రకటించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో చర్చించి నియామకాన్ని ఖరారు చేశారు. మీడియాకు సంబంధించిన వ్యవహారాలను చూసుకునేలా బాధ్యతలు అప్పగించారు. సౌమ్యుడు, వివాదారహితుడు తెలుగు యువత పట్టణ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం నేపథ్యంలో మీడియాతో కలిగిన సన్నిహిత సంబంధాలు ఈ పదవి రావడానికి కారణమైంది. మీడియా కోఆర్డినేటర్‌గా ఎన్నికైన దుర్గాప్రసాద్‌ను ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు ఘనంగా సత్కరించారు. అనంతరం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు ఎమ్మెల్యే కార్యక్రమానికి సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తానని తెలిపారు. అలాగే విలేకరుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పాత్రికేయుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే అప్పగించిన ఈ బాధ్యతలను అంకితభావంతో సమర్థవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు.

విద్యార్థులకు సహాయసహకారాలు అందిస్తాం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని వైకాపా నేత మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం జక్కదన జెడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవం సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించి ఏ అవసరం వచ్చిన తమ వంతు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. గతంలో కూడా విద్యార్థులకు సమదుస్తులు అందించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రముని, ఉపాధ్యాయులు గోవింద రెడ్డి, జయశ్రీ, చిట్టిబాబు, చంద్ర శేఖర్ రెడ్డి, బిందు సారుడు, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముత్తుకూరు నందు ఘనంగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి గోపాల్ రెడ్డి మరియు ఎస్టియు మండల అధ్యక్షులు బాబు రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ముఖ్యమైన జ్ఞానం ఎక్కడి నుంచి వస్తుందంటే అది కేవలం విద్య ద్వారానే లభిస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి ఎంతో క్రమశిక్షణతో విద్యని అభ్యసించాలని భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరడం జరిగింది అలాగే బాబు రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఒక భాగమని ప్రతి విద్యార్థి అని రంగాలు ఎదిగినప్పుడే వాడు భవిష్యత్తు బంగారు బాటవుతుందని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అలాగే ఎస్టియు ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్, డివిజనల్ కన్వీనర్ నారాయణస్వామి సిఆర్‌సి ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య సార్, ఉపాధ్యాయులు, చంద్రశేఖర్ శకుంతల, వసంతఆర్థిక కార్యదర్శి శివ ప్రకాష్ బాబు, బయన్న, లక్ష్మీపతి, శ్రీనివాసులు, ఉష, నీరజ, మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కోట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పింక్ బస్సు సర్వీస్ ద్వారా క్యాన్సర్ వైద్యపరీక్షలు నిర్వహించటం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యురాలు హరిత పేర్కొన్నారు. మండల పరిధిలోని వెంకన్నపాలెం, తిమ్మనాయుడుపాలెం గ్రామాల్లో గురువారం క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ హరిత మాట్లాడుతూ ప్రారంభ దశలోనే క్యాన్సర్ గుర్తిస్తే త్వరితగతిన నయం చేసుకోవచ్చు అన్నారు. అనంతరం రొమ్ము నోటికి సంబంధించిన మొమో గ్రామ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నాగరాజు, గ్రామ కార్యదర్శి సుమలత, సర్పంచ్ మధు యాదవ్, ఏఎన్ఎం నిరోషా, ఆశావర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మజాతర

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయమైనముత్యాలమ్మ ఆలయంలో గురువారం ముత్యాలమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. మంగళవారం నుంచి ప్రారంభమైన జాతర వేడుకలు గురువారం నాటితో ముగిశాయి. జాతరను పురస్కరించుకుని ముత్యాలమ్మగుడివీధిలో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. వారికి ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉదయం ముత్యాలమ్మగంగపెట్టెను ఊరేగించారు. రాత్రి 8 గంటల సమయంలో అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో బాపిరెడ్డి, ఆలయఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోషణ పక్వాడపై అవగాహన

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కార్వేటినగరం పంచాయతీకి చెందిన ముస్లిం ఏరియా అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ పద్మ సునంద ఆధ్వర్యంలో పోషణ పక్వాడపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లులను, గర్భవతులు, బాలింతలకు 1000 రోజుల సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా చిరుధాన్యాల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సమావేశం నందు అంగన్వాడి సూపర్వైజర్లు శామిని, ఇందిరా, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

అగ్ని ప్రమాదాల వారోత్సవాల్లో అగ్నిమాపక అధికారి రాజయ్య

విశాలాంధ్ర-సత్యవేడు: అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒకరు అప్రమత్తంగా ఉండాలని సత్యవేడు అగ్నిమాపక కేంద్ర ప్రధాన అధికారి రాజయ్య చెప్పారు. అగ్ని ప్రమాద వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం స్థానిక జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో అన్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక ప్రధాన అధికారి రాజయ్య మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలను నివారించడానికి వేడి,ఆక్సిజన్,ఇంధనం ఏదైనా ఒక దాన్ని తొలగించాల్సి ఉందన్నారు. ఇంటిలోని ప్రతి అంతస్తులో, బెడ్రూమ్‌లో పొగ అలారాలను ఏర్పాటు చేయాలన్నారు.వీటిని ప్రతి నెల పరీక్షించాలన్నారు. భవనం మూసి వేయడానికి ముందు విద్యుత్తు, గ్యాస్ సేవలను వేరు చేయాలన్నారు. దీంతోపాటు పోర్టబుల్ ఉపకారణాలను క్రమం తప్పకుండా పరీక్షించాలన్నారు. డబ్బాలను బాహ్య గోడల నుండి దూరంగా ఉంచేటట్టు చూడాలన్నారు.ప్రమాదకర పదార్థాలను సరైన నిర్వహణ,నిల్వ విధానాలతో నిర్వహించాలని ఆయన సూచించారు. సంభావ్య జ్వలన వనరులను నియంత్రించాల్సి ఉందన్నారు. అయితే వేసవి తీవ్రత దృశ్య అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. తదనంతరం అగ్ని ప్రమాదాల నివారణపై అగ్నిమాపక సిబ్బంది ప్రయోగాత్మకంగా డెమో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ప్రసాద్, శ్రీనివాసులు, గోవిందరాజులు, సుబ్రహ్మణ్యం, కోటిచంద్రన్, రవికుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం ప్రారంభం

విశాలాంధ్ర-కల్లూరు: మండలంలోని కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాలభటులు స్కౌట్స్ - గైడ్స్ విభాగాన్ని మండల విద్యాశాఖ అధికారులు సిద్ధరామయ్య, పోకల తాతయ్య ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ పీఎం పాఠశాలలో చదివే బాలబాలికల కోసం ఏర్పాటుచేసిన ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం ద్వారా విద్యార్థుల్లో ప్రథమ చికిత్స, క్రమశిక్షణ,దేశభక్తి ,సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం, రోగగ్రస్తులకు సేవ చేయడం, పాఠశాల కార్యక్రమాల్లో పాల్గొనడం,విద్యార్థులకు ప్రత్యేక డ్రెస్ కోడ్ ప్రాముఖ్యత ప్రాముఖ్యత మొదలైన అంశాలపై అవగాహన కలిగి ఉండి ఉత్తమ పౌరులుగా ఎదిగి ఉత్తమ స్థాయిలో ఉండాలని కోరారు. కార్యక్రమంలో స్కౌట్స్ - గైడ్స్ కెప్టెన్లు రాజశేఖర్, విమలా విక్టోరియా, ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్ధులు, రాజేంద్ర, వేణుగోపాల్, రహమత్ భాష, చంద్రబాబు, పద్మవేణి, సైదుల్లా తదితరులు పాల్గొన్నారు.

రహదారి ప్రక్కన పేడదిబ్బలు తొలగించాలి

ఈఓపీఆర్డీ శారదాదేవి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: జాతీయ రహదారులు, రహదారుల ప్రక్కన పేడదెబ్బలు తొలగించాలని ఈఓపిఆర్డీ శారదాదేవి అన్నారు. గురువారం మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురుగునీటి కాలువలు తరచూ శుభ్రం చేయాలన్నారు. ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారం వేయరాదని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ రహదారుల ప్రక్కన పేడ దిబ్బలు వేయరాదని తెలిపారు. ఈ నెల 25వరకు ప్రత్యేక పారిశుద్ధ్య పనులను మండల వ్యాప్తంగా నివసిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇప్పటికే పేడ దిబ్బలు ఉన్నట్లు గుర్తించి లబ్ధిదారులకు నిర్ణీత గడువు ఇచ్చినా వారిలో స్పందన రాకపోవడంతో జేసీబీ, ట్రాక్టర్ సహాయంతో కోగిలేరులో రహదారి ప్రక్కన వున్న పేడదిబ్బలను తొలగించే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

పుంగనూరు సిఐగా బి.సుబ్బరాయుడు

విశాలాంధ్ర-పుంగనూరు: పుగనూరు అడ్వాన్స్ సీఐగా పనిచేస్తున్న శ్రీనివాసులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు ఆయన సస్పెండ్ కావడం పాఠకులకు విధితమే. ఆయన స్థానంలో అర్బన్ సీఐగా బి.సుబ్బరాయుడు గురువారం రోజున పట్టణ పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతులు సక్రమంగా అమలు చేయడం కొరకు శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు అంతే కాకుండా పట్టణంలో ఉన్న రౌడీ ముఖాలు అందరినీ అదుపులోకి తీసుకుని పట్టణంలో ప్రశాంతత నెలకొల్పడం జరుగుతుందన్నారు మన పుంగనూరు ప్రశాంతంగా ఉండాలంటే రాజకీయ పార్టీలు అంతా సహకరించాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్లైన్ బైకులను నిషేధించండి.. ఆటో డ్రైవర్ల కుటుంబాలను కాపాడండి

విశాలాంధ్ర - తిరుపతి: స్థానిక మంగళం రోడ్డులో గల ఆర్టీవో కార్యాలయం నందు జిల్లా రవాణా అధికారి కె.మురళీమోహన్ కి తిరుపతి జిల్లా . తిరుపతి జిల్లా ఆటో వర్కర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఆర్టీవోకి ఆటో డ్రైవర్లకు ఆన్లైన్ బైక్ వలన కలుగు ఇబ్బందులను యూనియన్ కార్యదర్శి ఎన్ శివ వివరిస్తూ ఆటో డ్రైవర్లు ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు లేక ఉపాధి కోసం ఆటో డ్రైవర్లుగా మారుతున్నారని వీరు అప్పులు చేసి ఆటోలను కొనుగోలు చేశారని నెలసరి ఈఎంఐ చెల్లించాలన్న ఇంటి అద్దె కట్టాలన్న పిల్లలను చదివించాలన్న వయసు మీరిన తల్లిదండ్రులకు ఆరోగ్య సమస్యలు సు దలన్న ఆటో నడపందే ఏ ఒక్కటి జరగదు ఆటో న్ మాకు జీవన ఆధారం అలాంటి మా జీవన ఉపాధి పైన దెబ్బ కొట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆన్లైన్ బైక్ లకు అనుమతులు ఇచ్చి మా కుటుంబాలను ఈదిన పదేయడం సరైనది కాదు ఇప్పటికైనా ప్రభుత్వాలు పునరాలోచించి తక్షణమే ఆన్లైన్ బైక్ లను రద్దు చేయాలని ఆర్టీవో ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో నాయకులు నగర ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.సురేష్ ఎం.వెంకటేష్. భాస్కర. బి.ప్రమీల. కే.పార్వతి. కాశి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుల లారీలను ఆపడం మంచిది కాదు

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని మార్కెట్ యార్డు నందు బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నరసింహులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టబద్ధంగా వ్యాపారస్తులు సంతలో ఎద్దులను రైతుల నుండి కొని ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుములు చెల్లించి బిల్లులు పొంది బయట ప్రాంతానికి వ్యాపార నిమిత్తం ఎద్దులను తరలిస్తుంటే కొంతమంది ఆ లారీలను ఆపి వాటిని మార్కెట్ యార్డుకు తరలించడం జరిగిందన్నారు కానీ వాటి సంరక్షణ చూసేవాడు లేక పోవడంతో అవి మరణించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు ఇలా చేయడం వల్ల గోవుల ప్రాణాలు పోతాయి కానీ వాటిని కాపాడలేమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత రాత్రి కొంతమంది ఎద్దుల లారీలను హ్యాపీ వృద్ధులను కిందికి దించి నిండిపోవడం జరిగిందని దీనివలన వాటికి పశు గ్రాసం నీళ్లు పెట్టకపోవడం వల్ల ఎద్దులు అన్ని నీరసించి పోవడం జరుగుతున్నది అన్నారు కావున అక్రమ రవాణా చేస్తే తప్ప చట్టబద్ధంగా తరలించే లారీలను ఆపకూడదని హెచ్చరిస్తున్నామన్నారు ఇలా లారీలను ఆపి వ్యాపారస్తుల నుండి నగదు డిమాండ్ చేసే వారిపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఇప్పుడు వ్యాపారస్తుల నుండి పట్టుకున్న ఎద్దులన్నిటిని వెంటనే రిలీజ్ చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా గురుదక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయం లో గురుదక్షిణామూర్తికి గురువారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి పలు రకాల అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హుండి డబ్బులు లెక్క చూడాలంటే వ్యక్తి పై దాడి

విశాలాంధ్ర-గంగవరం: దేవాలయానికి సంబంధించిన హుండి డబ్బులు లెక్క చూడాలని అడిగిన పాపానికి తనపై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారని గంగవరం మండలం మేలుమాయి పంచాయతీ గుండ్ల పల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి కుమారుడు రమణారెడ్డి గురువారం ఆయనపై జరిగిన దాడిని మీడియాకు వివరించాడు. ఆయన తెలిపిన వివరాలు మేరకు గుండ్లపల్లి గ్రామంలో రాముల గుడి నిర్వహణ కోసం అదే గ్రామానికి చెందిన సుబ్రమణ్యం రెడ్డి కుమారుడు యుగంధర్ రెడ్డిని గ్రామస్తులు నిర్ణయించుకున్నామని తెలిపాడు. గ్రామస్తుల కట్టుబాట్లు ప్రకారం నడుచుకుంటానని యుగంధర్ రెడ్డి నమ్మబలికాడని తెలిపారు. దేవుని కార్యక్రమాల కోసం గ్రామంలో సుమారు 70 ఇండ్లు ఉండగా ఒక్కొక్క ఇంటికి 2500 రూపాయల చొప్పున చందాలు చెల్లించామని తెలిపాడు. ఈనెల 14వ తేదీ గ్రామములో రాములు వారి ఉత్సవం అయిన అనంతరం యుగంధర్ రెడ్డిని హుండీలో ఉన్న కానుకలు, చందా డబ్బులను గ్రామస్తులు ముందర లెక్కలు చూడాలని అడుగుతుండగా యుగంధర్ రెడ్డి సమాధానం చెప్పకుండా నానా బూతులు తిట్టాడని ఆరోపించాడు. విషయం తెలుసుకున్న యుగంధర్ రెడ్డి తమ్ముడు వేణు, తండ్రి సుబ్రహ్మణ్యం రెడ్డి, పినతండ్రి సుబ్రహ్మణ్యం రెడ్డి మూకుమ్మడిగా విచారించకుండా తనపై కర్రలతో దాడి చేసి గాయపరచారని కంటతడి పెట్టాడు. వారి నుండి తప్పించుకొని తన ఇంటికి వచ్చినా అంతటితో ఆగక తన ఇంటి పై దాడి చేసి ఇంటి అద్దాలను ధ్వంసం చేశారని వివరించాడు. జరిగిన అన్యాయం పై అదే రోజు రాత్రి గంగవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలిపాడు. ఫిర్యాదును అందుకున్న పోలీసులు తనను పలమనేర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం పంపారని వివరించాడు. మూడు రోజులు గడుస్తున్న ఇప్పటివరకు పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యుగంధర్ రెడ్డి కుటుంబీకుల నుండి తనకు ప్రాణహాని ఉందని, దాడి చేసిన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు రక్షణ కల్పించాలని కోరాడు.

ఆనంద్ యాదవ్ జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-తిరుపతి: టౌన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ ఆనంద్ యాదవ్ జన్మదిన సందర్భంగా తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు సుగుణమ్మ ఆశీస్సులు తీసుకోవడం జరిగింది ఇందులో భాగంగా డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ శుభాకాంక్షలు తెలపడం జరిగింది అనంతరం ఆర్సి రోడ్ లోని వేణుగోపాల స్వామి ఆలయం వద్ద ఆనంద్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని తులసి తులసి యాదవ్ యూత్ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజీ కృష్ణ యాదవ్ దంపూరి భాస్కర్ యాదవ్ అన్న అనిత యాదవ్ ధన శేఖర్ యాదవ్ మధు శ్రీను యాదవ్ శంకర్ యాదవ్ మొదలగు వారు పాల్గొన్నారు.

అగ్నిమాపక విన్యాసాలతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-నాయుడుపేట: అగ్నిమాపక వారోత్సవాలు భాగంగా జరుపు కార్యక్రమంలో 17వ తేదీ గురువారం నాడు అగ్నిమాపక ప్రోగ్రాములను నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నాయుడుపేటలో నిర్వహించడం జరిగింది. ఈ అవేర్నెస్ ప్రోగ్రాం లో స్కూల్లోని పిల్లలకు ఎలక్ట్రికల్ ఫైర్స్, ఫైర్ సేఫ్టీ అట్ల ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో వివరంగా చెప్పి డెమోచేసి చూపించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.కె నూర్ రియాజ్, పి మల్లికార్జున, ఏవో, సయ్యద్ గౌస్ బాషా పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అగ్నిమాపక అధికారి డివి రమణయ్య, సిబ్బంది ఏ చంద్రబాబు, ఎల్లఫ్. ఏ.సందీప్, ఎఫ్ఎం సిహెచ్.నాగరాజు, ఎం.నాగరాజు కె.రవీందర్ రెడ్డి హెచ్జి కె పోలయ్య, హెచ్జి. డిఓపి, హెచ్.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కొటాల పంచాయతీలో పులివర్తి సుధా రెడ్డి మహిళలతో ముఖాముఖి

విశాలాంధ్ర-చంద్రగిరి: కొటాల పంచాయితీలో పులి వర్తి సుధారెడ్డి మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కొటాల పంచాయితీకి విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డి మహిళలు ఘన స్వాగతం పలికారు. మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ సుధా రెడ్డి ముందుకు సాగారు. కొటాల పంచాయితీలో చేసిన పలు అభివృద్ధి పనులను మహిళలకు ఆమె వివరించారు. పార్టీలకు అతీతంగా మహిళలందరికి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ, స్వయం ఉపాధి శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నదని అన్నారు. రేషన్ కార్డు, పెన్షన్, ఇంటి స్థలాలు వంటి సమస్యలకు సచివాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని ఆమె సూచించారు. మీరు ఇచ్చే ప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని మహిళలకు తెలిపిన పులివర్తి సుధా రెడ్డి. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వమన్నారు. పార్టీలకు అతీతంగా చంద్రగిరి నియోజవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- ప్రధానోపాధ్యాయులు సాధిక్ భాష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు సాధిక్ భాష తెలిపారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆరవ తరగతి ప్రవేశం కొరకు జిల్లా పరిషత్ ఓబులాయిపల్లి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎర్రం రెడ్డి పల్లి, రెడ్డిపల్లి, ఓబులాయిపల్లి గిరిజన గ్రామాల్లో పర్యటించి విద్యార్థులను తల్లిదండ్రులను కలిసి ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధిక్ భాష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని, ఉచిత మధ్యాహ్న భోజన పథకం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, స్కాలర్షిప్స్ అందిస్తున్నారని, నాణ్యమైన విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలలోనే ప్రవేశం పొంది ఉన్నత విద్యలు అభ్యసించాలని తల్లిదండ్రులను, విద్యార్థులను కోరారు. ఎర్రమరెడ్డిపల్లి, రెడ్డిపల్లి, ఓబులాయిపల్లి గిరిజన కాలనీల నుండి ప్రాథమిక పాఠశాల విద్యార్థులను సుమారు 15 మంది విద్యార్థులను ఉన్నత పాఠశాలలో ప్రవేశం కొరకు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీ కాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్, సిఆర్పి ధన శేఖర్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా శ్రీనివాసులు నాయుడు

విశాలాంధ్ర-సోమల: పుంగనూరు నియోజకవర్గంలో ని సోమల మండలం, ఇరికిపెంట గ్రామ మాజీ సర్పంచ్ ,మాజీ ఎం.పి.టి.సి.చెన్నపట్నం చెరువు మాజీ చైర్మన్ గా శ్రీనివాసులు నాయుడు పుంటూ గ్రామ ప్రజలు కు చేదోడుగా పుంటూ వచ్చారు. ఇరికిపెంట లోఅభివృద్ధి కార్యక్రమాలను ఎన్నో చేశారు. గత ప్రభుత్వం ఈయన కు ఎన్ని ఇబ్బందులు పెట్టిన అదరక, బెదరక, లొంగక ఎదురొడ్డి నిలబడి తెలుగుదేశం పార్టీ కి కార్యకర్త పుంటూ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు.. అలాగే గతం లో అధికార పార్టీ వారు ఎన్నో రకాల గా అశలు చూపెట్టిన లొంగ లేదని సమాచారం. ఇలాగే అతని పై ఎన్నో పోలీసు కేసులు పెట్టి ,నా నా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మన భవిష్యత్ నాయకులు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపిక చేయడం శ్రీనివాసులు నాయుడు నారా లోకేష్‌కు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి చల్ల రామచంద్ర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నాకు పదవి రావడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలిపారుఅలాగే అసంపూర్తిగా ఉన్న సోమల మార్కెట్ ను త్వరలోనే ప్రారంభించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో నే సోమల మార్కెట్ ను ముందుకు తీసుకెళ్లి అభివృద్ధి లో మొదటి స్థానం రావడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. రైతులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.అలాగే గురువారం టిడిపి ఇంచార్జి చల్ల బాబు రెడ్డి ని రొంపిచర్ల లో కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి పి.ఎం.మల్లి ఖార్జున, శివశంకర్, చిన్న బాబు, మని, రత్నన్న, చాణుక్య, కె.కోటేశ్వరరావు, గళ్ళ బోస్, బాబురావు, సతీష్ , దనశేఖర్, సీన, శివయ్య నాయుడు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: చౌడేపల్లి మండలం పుంగనూరు తిరుపతి ప్రధాన రహదారి మార్గమధ్యంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ముగ్గు రికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. బెంగళూరు చెందిన వేణుగోపాల్, బెంగళూరు నుండి చదువు మండలం తిమ్మానయన పల్లి లోని బంధువుల ఇంటికి చక్రవాహనంపై మద్యం సేవించి వెళ్తూ మార్గమధ్యంలోని అటవీ శాఖ నర్సరీ సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద లద్దిగం కు చెందిన రెడ్డప్ప షఫీలు మరో ద్విచక్ర వాహనంలో సదం నుండి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రెడ్డప్ప షఫీ వేణుగోపాలకు గాయాలయ్యాయి స్థానికులు వాహనదారులు 108కు సమాచారం అందించగా 108 వాహనం ఆలస్యం కావడంతో హెచ్ఎంటివి రిపోర్టర్ కడియాల మహేష్ బాబుకు స్థానికుల సమాచారం అందించడంతో క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. చౌడేపల్లి ఎస్సైకు సమాచారం తెలియజేసి యునైటెడ్ వాహనం ద్వారా క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

గంజాయి నిర్మూలనకు పోలీసుల కార్యాచరణ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో గంజాయి పండించడం గాని అమ్మడం గాని తాగడం గాని శిక్షార్హమని మండల సబ్ ఇన్‌స్పెక్టర్ బి.పరశురాముడు ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేశారు. చిత్తూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని చెక్‌పోస్ట్, కడప నత్తం రోడ్డు, హై స్కూలు పరిసర ప్రాంతాలు, ఇండియన్ బ్యాంకు, వీకోట రోడ్డు, మిట్టపల్లి రోడ్డు, మొదలగు ముఖ్యమైన కూడళ్లలో పోలీసు వారి స్కానర్లను ఉంచడం జరిగిందని గంజాయి గురించి ఎటువంటి సమాచారం ఉన్న పోలీసు వారికి స్కానర్ ద్వారా స్కాన్ చేసి తమ సెల్ ఫోన్ ద్వారా తెలియజేయాల్సిందిగా కోరడమైనది. వీరి సమాచారాన్ని గోప్యంగా ఉంచనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. చిత్తూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి నిర్మూలన కొరకు అనేక చర్యలు తీసుకుంటు న్నట్లు ఈ సందర్భంగా బైరెడ్డిపల్లి మండల సబ్ ఇన్‌స్పెక్టర్ తెలియజేశారు.

బొజ్జల రిషితారెడ్డిచే చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: యువసేన స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన చలివేంద్రంను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి గురువారం ప్రారంభించారు. అక్కడ వచ్చిన మహిళలకు మజ్జిగ, నీరు పంపిణీ చేశారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన యువసేన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పేట శేఖర్‌ను అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కంఠారమేష్, మహిళ అధ్యక్షురాలు సుమతి, నాయకులు వివేక్, రమేష్ బాబు, భాస్కర్ గౌడ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో అందుబాటులోకి

అప్రిలియా టుయోనో 457

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: కొత్త అప్రిలియా టుయోనో ను తిరుపతిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆవిష్కరించారు. తిరుపతి లోని నికిమోటార్స్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అప్రిలియా టుయోనో 457, వెస్పా కాలా టెక్ లను తిరుపతి జిల్లా రవాణా అధికారి మురళీ మోహన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పియాజియో రీజనల్ మేనేజర్ క్రాంతి కుమార్, డీలర్ నాగభూషణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డొమెస్టిక్ 2డబ్ల్యు బిజినెస్ పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రఘువంశి మాట్లాడుతూ అప్రిలియా ఆర్ ఎస్ 457 ను మేము విడుదల చేసిన ఒక సంవత్సరం తర్వాత, తిరుపతిలో అప్రిలియా టుయోనో 457 ను విడుదల చేయటం పట్ల సంతోషంగా ఉన్నాము. మా అప్రిలియా స్కూటర్లు, మోటార్‌సైకిళ్లకు తిరుపతిలో లభించిన స్పందనలాగానే టుయోనో 457 తిరుపతిలో బైకర్ల ఆదరణ పొందుతుందని ఆశిస్తున్నాము అన్నారు. తమ ఉత్పత్తులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైయస్సార్ విగ్రహానికి మరమ్మతులు

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేటలో 17వ తేదీ గురువారం గోమతి సర్కిల్ వద్ద ఉన్న దివంగత మహానేత డాక్టర్ వైయస్సార్ విగ్రహ మరమ్మత్తు పనులను పరిశీలించిన మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంఛార్జ్ కిలివేటి సంజీవయ్య, సంజీవయ్య వెంట వైయస్సార్సీపీ జిల్లా కార్యదర్శి దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి, ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాధ రెడ్డి, నాయుడుపేట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కటకం జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-చిత్తూరు: దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో చిత్తూరు వన్ డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు వన్ డిపో యూనియన్ అధ్యక్షులు జె హెచ్ బాబు, కార్యదర్శి జి ఎస్ కుమార్ మాట్లాడుతూ తమ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలోని 128 డిపోల ఎదుట ఎన్ఎంయు ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్కులర్ 1/ 2019 ప్రకారం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రమ సస్పెన్షన్లను, ఉద్యోగుల తొలగింపులను ఆపాలని కోరారు. గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యదర్శి జి ఎస్ కుమార్ మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న గ్యారేజ్ ఉద్యోగుల సమస్యలు, నాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. వీటితో పాటు ఈహెచ్ఎస్ విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. జీవో - 114 ప్రకారం ఉద్యోగుల రాత్రి అలవెన్సులను రూ.150 నుంచి రూ.400కు పెంచాలని డిమాండ్ చేశారు. చిత్తూరు డిపో గ్యారేజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నరేష్ కుమార్ మాట్లాడుతూ. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులను వెంటనే మంజూరు చేయాలని, అనారోగ్యానికి గురైన ఉద్యోగులు వినియోగించుకొనే సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఎన్ఎంయుపి ప్రతినిధులు, సభ్యులు, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి లో ఒక మోస్తరు వర్షం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం లో ఒక మోస్తరు వర్షం కురిసింది మండలం మొత్తంలో నిన్న సాయంత్రం చిరుజల్లులతో ప్రారం భమై ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. ఈ వర్షానికి వాతావరణం చల్లబడింది గుంతల్లో అక్కడక్కడ నీళ్లు నిలువడంతో జీవాలకు నీటి కొరత తీరింది.

పోటీ పరీక్షల శిక్షణకు ఉత్తమ కోచింగ్ సెంటర్ 'విశ్వం'

విశ్వం వేసవి శిక్షణ శిబిర సమాచార పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక వరదరాజ నగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు ఈ రోజు విశ్వం వేసవి శిక్షణ శిబిర సమాచార పత్రికను ఉపాధ్యాయ ఎంఎల్ సి, అప్పుస్వా రాష్ట్ర అధ్యక్షులు ఎం.వీ.రామచంద్ర రెడ్డి, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వ నాథ్ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వ చందన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించబడింది.ఈ సందర్భంగా ఎంఎల్ సి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకులు సాధిస్తున్న విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాధ్ రెడ్డి అభినందించారు. విశ్వం విద్యాసంస్థల్లో విద్యార్థులను వివిధ పోటీ పరీక్షలైన సైనిక్, మిలిటరీ స్కూల్, నవోదయ, పాలిటెక్నిక్ పోటీ పరీక్షల్లో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకులు సాధిస్తూ నిష్ణాతులుగా తీర్చిదిద్దుతూ ఎందరో విద్యార్థుల వారి తల్లిదండ్రులకు మన్ననలు పొందుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని ఆయన కొనియాడారు. విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులు వృథా కాకుండా పిల్లల భవిష్యత్ దృష్ట్యా మాథ్స్, రీజనింగ్,సైన్స్,ఇంగ్లీష్ గ్రామర్ తదితర అంశాలపై పట్టు సాధించడానికి ఈ వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయిలో నిర్వహింపబడిన పోటీ పరీక్షలకు గత 33 సంవత్సరాల నుండి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మంచి స్టడీ మెటీరియల్ అందించి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అప్పుస్వా నాయకులు రాజ గోపాల్ రెడ్డి, హర నాథ్ శర్మ,శేష రెడ్డి, ఓబుల వెంకట్రామన రెడ్డి, భాస్కర్ రాజు, ఓం ప్రకాష్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. వేసవి శిక్షణ తరగతులకు సంబంధించి మరింత సమాచారం కొరకు 9399976999 / 8688888802 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు

అబాకస్ విద్యతో గణిత సమస్యలకు చెక్

- ప్రముఖులు డాక్టర్ విశ్వనాథ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: వేసవికాలంలో కాలమును సద్వినియోగం చేసుకొని గణిత సమస్యలకు చెక్ పెట్టే విధంగా తయారు కండి అని విద్యార్థులకు పిలుపునిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే గణితంపై పట్టు ఉండాలని, నేడు రేపు జరగబోయే సైనిక్, నవోదయ వంటి కాంపిటీషన్ పరీక్షలకు అబాకస్ విద్య ఎంతో దోహదపడుతుందని ముఖ్య అతిథిగా వచ్చిన రాయలసీమ రీజినల్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్,(అపుస్మా) డాక్టర్ ఎన్ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. స్థానిక బైరాగిపట్టెడ ఆర్చ్ సమీపంలోనే ఆర్కే అబాకస్ ఎడ్యుకేషన్ నందు గురువారం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్కే బ్యాకస్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మానవదేహానికి ఆహారం ఎంత అవసరమో, అదేవిధంగా మన మేధోశక్తికి అబాకస్ విద్య అంతే దోహదపడుతుందని తెలిపారు. అపుస్మా స్టేట్ జాయింట్ సెక్రెటరీ బిజీ రఘు నారాయణరావు మాట్లాడుతూ మన పూర్వీకుల నుంచి వేద గణితం అబాకస్ వంటి విద్య ఆనవాయితీగా ఎంతో చాకచక్యంగా క్షణకాలంలో ఎంత పెద్ద సమస్య నైనా అవలీలగా పరిష్కరించగలరని తెలిపారు. అపుస్మా జిల్లా అధ్యక్షుడు ఓబుల వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుంచే విద్యాబుద్ధులు చక్కగా నేర్చుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలని, అదేవిధంగా వేసవి కాలములో సమయం వృధా చేయకుండా నైపుణ్యం పొందుటకు వేసవి శిక్షణ తరగతులకు వెళ్లి మంచి నైపుణ్యాన్ని పొందాలని తెలిపారు. అపుస్మా జిల్లా సెక్రెటరీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తు దృష్ట్యా శారీరక వ్యాయామంతో పాటు మానసిక వ్యాయామం ఎంతో అవసరం అనేది అబాకస్ వేదిక్ మ్యాథ్స్ విద్య ద్వారా వస్తుందని తెలిపారు. అపుస్మా తిరుపతి సిటీ ప్రెసిడెంట్ పిల్లల యొక్క జ్ఞాపకశక్తి విచక్షణా జ్ఞానం, ఆలోచన శక్తి వృద్ధి చెందాలంటే వేదిక్ మ్యాథ్స్, అబాకస్ వంటి శిక్షణా తరగతులు చాలా అవసరం అని తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరాలు ఎంఆర్ పల్లి-9989500074, కేటీ రోడ్-7386502450, బైరాగి పట్టెడ -9000976246 ఆర్చి నందు నిర్వహించడం జరుగుతుందని, సమయము ఉదయం 7 గంటలు మొదలుకొని 12 గంటలకు ముగుస్తుందని, అలాగే సాయంకాలం 4 గంటలు మొదలై 9 గంటలకు ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. కె అబాకస్ డైరెక్టర్ ఆర్కే విమలా రెడ్డి, డాక్టర్ శ్రీరాం బాబు, అన్నమయ్య బీసీ జనరల్ సెక్రెటరీ అనగానే రెడ్డప్ప, అపుస్మా నాయకులు వెంకటేష్ బాబు (కుమార్ హై స్కూల్), ఆర్కే అబాకస్ కోఆర్డినేటర్ సి మల్లారెడ్డి తదితరులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమలలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు గురువారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఆలయం ముందు శ్రీవారిని దర్శించుకున్న భక్తులతో మాట్లాడి దర్శన ఏర్పాట్లపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. లడ్డూ, అన్న ప్రసాదాలు చాలా రుచికరంగా ఉన్నాయని చైర్మన్ వద్ద భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆలయంలోని దర్శన క్యూలైన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి భక్తులకు కల్పిస్తున్న అన్న ప్రసాదం, తాగునీటి సదుపాయాలపై ఆరా తీశారు. క్యూలైన్లలోని భక్తులతో సేవాభావంతో నడుచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శాంతా రామ్, నరేష్ కుమార్, డిప్యూటీ ఈవో లోకనాథం, అధికారులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వెంకటగిరి: ఈనెల 19వ తేదీ వెంకటగిరిలోని మధుర అకాడమీ స్కూల్ ప్రాంగణంలో కళ్యాణ మండపంలో పెనుసుల లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని పెంచలకోన దేవస్థానం వారిచే ఈ కార్యక్రమం జరుగుతుందని భక్త బృందం నిర్వాహకుడు తోట రమేష్, చిరువెళ్ళ ప్రభాకర్ తెలిపారు శనివారం నాలుగు గంటలకు స్వామి అమ్మవార్ల నగర ఉత్సవం సాయంత్రం 6 గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం లక్ష్మీ అష్టోత్తరం గోవింద నామాలు కార్యక్రమాలు నిర్వహించ బడతాయని సాయంత్రం ఏడు గంటలకు కళ్యాణ వచ్చి ఒక కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు పురుగుల రామకృష్ణ దంపతులిచే పట్టు వస్త్రాలు సమర్పణ జరుగుతుందని కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో భక్త బృందం నిర్వాహకులు తోట సరళ. టి వందన పవన్ సాయి.. ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

నామకరణ కార్యక్రమంలో రాకేష్ కిరణ్

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం మండలం లోని బ్రాహ్మణ తాంగల్ దళిత గ్రామానికి చెందిన పి. చిన్నబ్బా కుమార్తె పి.సంధ్య స్వరాజ్ వీరిద్దరికీ ఆడబిడ్డ జన్మించడం వలన కుమార్తె కి జన్మించిన సందర్భంగా గురువారం సాయంత్రం సత్యవేడు నియోజకవర్గం వైసిపి ఉమ్మడి జిల్లా క్రియాశీల కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని నామకర్ణంలో పాపకి పేరు పెట్టడం జరిగింది. మండలంలో ఏ ఫంక్షన్ అయినా వారిని ఆహ్వానిస్తే పెద్ద చిన్న తేడా లేకుండా ప్రతి ఫంక్షన్లో కలుసుకొని అన్ని విధాలుగా ప్రజా అభిమానాలను చూరగొంటున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ పీజీ బాబు అశోక్ కుమార్ చిన్న స్వామి, మునుస్వామి గోవింద్ స్వామి మంజునాథ్ స్వరాజ్ చిన్నప్ప రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కోట: అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తం గా ఉండాలని అగ్నిమాపకశాక అధికారి హరీష్ పేర్కొన్నారు. కోట పట్టణ పరిధిలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియంలో గురువారం అగ్నిప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఫైర్ ఆఫీసర్ హరీష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎండి సిద్దిక్,సి హెచ్ శ్రీనివాసులు, కే దశయ్య, వి.నాగేంద్ర, బి.వెంకటసుబ్బయ్య, జె.వినయ్, ఎం. నరసింహం, కే.శ్రీహరి, పి.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళను కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-తిరుపతి: మంగళంలోని కృష్ణవేణి యాదవ్ కాలనీలో జరిగిన ఇళ్ల విక్రయాల్లో కమిషన్ కోసం ఆశపడి ముందుండిన హేమలతను తిరుచానూరు పోలీసులు ఇష్టానుసారం కొట్టి, తమకు అనుకూలమైన వాంగ్మూలం ఇవ్వాలని వేధించడం ఎంతవరకు సబబని, వెంటనే ఎస్సై సాయినాథ చౌదరి, మహిళా కానిస్టేబుల్ సునీత పై పోలీసు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో బాధిత మహిళ హేమలతతో కలిసి ఆమె మాట్లాడారు. మంగళం గ్రామపంచాయతీ కృష్ణవేణి యాదవ్ కాలనీలో రిటైర్డ్ ఎస్సై వెంకటరమణ కుమారుడు గంగాధరం వాళ్లకి సంబంధించిన రెండు ఇళ్లను అదే కాలనీకి చెందిన సావిత్రమ్మకు ఒక ఇల్లు 21 లక్షలకు, మరో ఇల్లు 24 లక్షలకు విక్రయ పత్రం ద్వారా విక్రయించారన్నారు. అయితే తమ కుమారుడుని మోసం చేసి ఇల్లు రాయించుకున్నారని తనకున్న పలుకుబడితో అక్కడి స్థానిక వార్డు మెంబర్ ప్రమేయంతో తిరుచానూరు పోలీస్ స్టేషన్ కు కమిషన్ కోసం ఆశపడ్డ హేమలతను రోడ్డులో నడుచుకొని వెళ్తుండగా పోలీసులు దౌర్జన్యంగా జీపులు తీసుకెళ్లి ఇష్టానుసారంగా కొట్టి, చిత్రహింసలకు గురి చేశారన్నారు. ఎస్సై సాయినాథ్ చౌదరి, మహిళా కానిస్టేబుల్ సునీత మహిళా అనే కనికరం లేకుండా బట్టలూడదీసి కొట్టడం మానవత్వానికి మచ్చ తెచ్చే అంశం అన్నారు. మహిళని ఇంత దారుణంగా చిత్రహింసలు పెట్టిన సాయినాథ్ చౌదరిని, కానిస్టేబుల్ సునీతలపై రాష్ట్ర మహిళా కమిషన్ కు, మానవ హక్కుల సంఘానికి, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నామన్నారు. సాధారణంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో మహిళలను హింసించిన పురుషులపై చెయ్యి ఎత్తకుండా ఫ్రెండ్లీ పోలీసింగ్ అని చెప్పే పోలీసులు, తనకు సంబంధం లేని వ్యవహారంలో ఓ మహిళను ఇరికించి కొనుగోలుదారు 19 లక్షలే ఇచ్చారని తమకు అనుకూల వాంగ్మూలాన్ని చెప్పాలని ఒత్తిడి చేయడం, లేకపోతే వారి కుటుంబ సభ్యులపై బ్రోతల్ కేసులు, గంజాయి కేసులు పెడతామని బెదిరించడం చూస్తుంటే పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఏర్పడిందన్నారు. భూ వివాదాలను కోర్టులో తేల్చుకోమని చెప్పే పోలీసులు తిరుచానూరు పోలీస్ స్టేషన్ ను సెటిల్మెంట్ అడ్డాగా మార్చుతున్నారని అందుకు ఈ సంఘటనే ఉదాహరణ అన్నారు. బాధితురాలు హేమలత మాట్లాడుతూ తాను పీరియడ్స్ లో ఉన్నానని చెప్పినా కూడా మహిళా కానిస్టేబుల్ సునీత సాటి మహిళా అని చూడకుండా ఎక్కడబడితే అక్కడ ఇష్టానుసారంగా రబ్బరుతో కొట్టారన్నారు. ప్రస్తుతం పోలీసులు కొట్టిన దెబ్బలకు నడవలేక, చేతులు కదపలేక ఆసుపత్రిలో వైద్యం తీసుకొని ఉంటున్నానన్నారు. ఇటువంటి వారిపై పోలీసులు కఠిన చర్య తీసుకోవాలని, అలానే కమిషన్ కోసం ఆశపడి వెళ్లిన తనను ఇంతలా బాధించడానికి కారకులైన రిటైర్డ్ ఎస్సై వెంకటరమణ, అతని కుమారుడు గంగాధరం, వార్డు మెంబర్ నాగయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. పోలీసులు కొడుతూనే తనను కులం పేరుతో దూషించడం మరింత బాధ వేసిందన్నారు. తిరుచానూరు పోలీసులు వ్యవహార శైలిపై పోలీసు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. భూమి కొనుగోలుదారు సావిత్రమ్మ మాట్లాడుతూ బ్యాంకు రుణాలు తీసుకుని, చీటీలు ఎత్తి, బంగారు నగలు కుదువ పెట్టి మొత్తం డబ్బులు గంగాధరంకు చేర్చమన్నారు. తమకు న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జయంతి, నాగమ్మ, సుజాత, లత పాల్గొన్నారు.

వాటాల తేడాతోనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు



విశాలాంధ్ర-తిరుపతి: భూమిని అమ్మి అందులో వచ్చిన వాటాల పంపకాలలో వచ్చిన తేడాలతోనే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ నిందలు మోపుతున్నారని బాధితుడు మురళీధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో న్యాయవాదులతో కలిసి మురళీధర్ రెడ్డి మాట్లాడారు. 2023లో ప్రదీప్, కృష్ణచైతన్య యాదవ్ అనే వ్యక్తులు తన వద్దకు వచ్చి తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎంఆర్ పల్లిలోమంచి స్థలం ఉందని చెప్పడంతో తాను కూడా అన్ని పరిశీలించి బ్యాంకు లోనుకు దరఖాస్తు చేసుకొని ప్రదీప్ పేరుపై రిజిస్టర్ సేల్ డీడ్ ఉన్న భూమి 60 అంకణాలను కొనుగోలు చేశానన్నారు. అయితే గతంలో శ్రీదేవి అనే మహిళ తన కుమార్తె హిమవతి (అసలు యజమాని) నుండి స్థలంపై జిపిఏ పొంది సదరు స్థలాన్ని ప్రదీప్ కు రిజిస్టర్ సేల్ డీడ్ ధర విక్రయం చేసిందన్నారు. లీగల్ ఒపీనియన్ తీసుకొని సదరు స్థలాన్ని ప్రదీప్ వద్ద నుండి రెండు కోట్ల 30 లక్షలకు కొనుగోలు చేశానన్నారు. అటు తరువాత అద్దె ఇవ్వకపోవడంపై ప్రశ్నించడంతో ఇల్లు తనదని నేనెవరికీ అమ్మలేదని తిరగబడిందన్నారు. అటు తరువాత మంత్రి నారా లోకేష్ వద్దకు వెళ్లి కన్నీరు కారుస్తూ అబద్ధాలు చెప్పి ప్రదీప్, కృష్ణ చైతన్య యాదవ్ తో పాటుగా తనపై క్రిమినల్ కేసులు నమోదు చేయించిందన్నారు. విక్రయానికి సంబంధించిన ఒక కోటి 27 లక్షల రూపాయలను అమెరికాలో ఉన్న హిమవతికి బ్యాంకు ద్వారా చేర్చినట్లుగా ప్రదీప్ ఆధారాలను చూపాడుతున్నారు. తనను ఇంతగా మోసం చేసి పైగా తనను మోసం చేసినట్లుగా శ్రీదేవి మీడియా ముందుకు వచ్చి చెప్పడం దారుణమన్నారు. ఇకనైనా వాస్తవాలు అందరూ తెలుసుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో న్యాయవాదులు క్రాంతిచైతన్య, లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

జాతీయ చెస్ పోటీలకు వెంకటగిరి విద్యార్థిని నిహారిక ఎంపిక

విశాలాంధ్ర-వెంకటగిరి: జాతీయ స్థాయి చెస్ పోటీలకు వెంకటగిరి వాసి విద్యార్థి గంగినేని నిహారిక ఎంపికైంది విజయ్ చెస్ అకాడమీ లో నిహారిక శిక్షణ పొందింది. హైదరాబాదులో జరిగిన రీజనల్ స్పోర్ట్స్ జాతీయ చెస్ పోటీల్లో నిహారిక ఐదు పాయింట్లకు 3.5 పాయింట్లు సాధించి నాలుగో స్థానంలో జాతీయ చెస్ పోటీలకు ఎంపికైంది. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థి నిహారికను పాఠశాల ఉపాధ్యాయులు చెస్ అకాడమీ కోచ్ విజయ్ అభినందించారు.

టిడిపి ఎన్నికల నిర్వహణ కమిటీలో చిత్తూరు ఎంపికి స్థానం

విశాలాంధ్ర-చిత్తూరు: తెలుగుదేశం పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యునిగా చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావుకు స్థానం దక్కింది. త్వరలో పార్టీ కమిటీల ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో చిత్తూరు ఎంపీకి ఆకమిటీ లో స్థానం దక్కడం విశేషం. తెలుగు దేశం పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ గా వర్ల రామయ్య, సభ్యులుగా పల్ల శ్రీనివాసరావు, షరీఫ్, నిమ్మల రామానాయుడు, గొట్టపాటి రవి, సవితమ్మ, దగ్గు మళ్ళ ప్రసాదరావు లను నియమిస్తూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గురుతర బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత కు ధన్యవాదాలు అని, పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

మంత్రి లోకేష్‌పై అనుచితంగా పోస్ట్ చేసిన మహిళపై కేసు నమోదు

విశాలాంధ్ర-చిత్తూరు: మంత్రి నారా లోకేష్ పై ఎక్స్ వేదిక అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణవేణి అనే మహిళపై చిత్తూరు వన్ టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. మంత్రి లోకేష్ పై ఎక్స్ వేదిక గా కృష్ణవేణి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ లోకేష్ ఫోటోలను మార్ఫింగ్ చేసి బుధవారం పోస్ట్ చేశారు. దీనిపై చిత్తూరు నగరానికి చెందిన శ్రీనివాస బాబు చిత్తూరు వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఎక్స్ వేదిక గా మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసి పోస్ట్ చేసిన కృష్ణవేణి పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కృష్ణవేణి ఆచూకీ తీసుకునేందుకు రంగంలోకి దిగారు.

శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేను ప్రిన్సిపాల్ జయ పరంధామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గ్రాడ్యుయేషన్ డే ను ప్రైమరీ నుంచి ప్రైమరీ నుంచి హై స్కూల్ విద్యార్థులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యత్తోనే భవిష్యత్తు ఉంటుందని ప్రతి ఒక్క విద్యార్థి విద్య పట్ల ప్రత్యేకమైన శ్రద్ధతో చదువుకోవాలని తద్వారా ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్క పిల్లవానిని తల్లిదండ్రులు పోతున్నారు. ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని విద్యుత్ అభ్యసించిన వల్ల కలిగే ప్రయోజనాలను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి చైతన్య కేజిఎఫ్ శ్రీకాంత్ పాల్గొని విద్యార్థులకు మెడల్స్ మెమొంటోస్ సర్టిఫికెట్లను పంపిణీ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ శ్రీదేవి ఇన్చార్జ్లు నిరంజన్ నరేష్ పెంచల్ రాజు ఉమామహేశ్వరి రమ్య సాయి ఏఓ రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల, ప్రజా ప్రతినిధుల

సూచనలు, అభిప్రాయాలను కమిషన్ పరిశీలిస్తుంది

గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమైన 16వ ఆర్థిక సంఘం బృందం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: గ్రామీణ ప్రాంతాల స్థానిక సంస్థల ప్రతినిధులు, పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులతో, వాణిజ్య, పారిశ్రామిక వేత్తలతో తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరం నందు సమావేశమైన 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డా. అరవింద్ పనగారియా, సభ్యుల బృందం ప్రస్తుతం అమలవుతున్న వ్యవస్థపై వివరిస్తూ గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు కేంద్రం నుండి నిధుల విడుదల, ఆపన్న హస్తం, పట్టణ స్థానిక సంస్థల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల నిర్మాణం, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, వీధి లైట్లు, మురుగునీటి పారుదల వ్యవస్థ, మౌలిక సదుపాయాల కల్పనకు, గ్రీన్ అంబాసిడర్ల వేతనాలు తదితర ముఖ్యమైన అంశాలపై కేంద్రం నుండి నిధుల విడుదల, ఆర్థిక సాయం కొరకు కమిషన్ దృష్టికి గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తీసుకెళ్ళారు. సదరు నిధులు రాష్ట్రానికి ఇవ్వగలిగితే మరింత మెరుగ్గా పౌరులకు సౌకర్యాలు, సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. వాణిజ్య, పారిశ్రామిక వేత్తలు కమిషన్ దృష్టికి పరిశ్రమలకు సంబంధించిన పలు అంశాలను తీసుకెళ్తూ ఎంఎస్ఎంఈ, స్మాల్ అండ్ మీడియం పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు, పవర్ సబ్సిడీ మరింత నిధులు విడుదల చేయాలని, ఏపీ రీ ఆర్గనైజేషన్ పెండింగ్ అంశాలు, రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల అభివృద్ధికి సహకరించాలని ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్, అసోచామ్, ఫ్యాప్సియా, డిఐసీసీఐ, ఎఫ్ఎస్ఎంఈ తదితర పారిశ్రామిక వేత్తలు కమిషన్‌ను కోరారు. గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, వాణిజ్య, పారిశ్రామికవేత్తల సూచనలు, అభిప్రాయాలను కమిషన్ పరిశీలిస్తుందని 16వ ఆర్థిక సంఘం చైర్మన్ తెలిపారు. సమావేశానికి హాజరైన పలువురు తమ సూచనలను సలహాలను లిఖిత పూర్వకంగా కమిషన్ చైర్మన్ కు అందచేశారు. ఈ సమావేశంలో 16వ ఆర్థిక సంఘం సభ్యులు అన్నే జార్జ్ మ్యాథ్యూ, డా. మనోజ్ పాండా, రిత్విక్ పాండే, కేకే మిశ్రా, అమృత, ఆదిత్య పంత్, జ్యోతి నాగర్కోటి, అభయ్ మీనన్ తదితర సభ్యులు. ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ పీయూష్ కుమార్, అడిషనల్ సెక్రటరీ ఫైనాన్స్ జె. నివాస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ పంచాయితీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ శశిభూషన్ కుమార్, డైరెక్టర్ పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కృష్ణతేజ, ప్రిన్సిపాల్ సెక్రటరీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సురేష్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, జెసి శుభం బన్సల్, రాష్ట్రంలోని పలు ప్రాంతాల గ్రామీణ స్థానిక సంస్థల నుండి సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ లు పాల్గొనగా అర్బన్ లోకల్ బాడీస్ ప్రతినిధులు మునిసిపల్ మేయర్, చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు.

టిటిడి ఈవో శ్యామలరావును కలసిన గంగమ్మ గుడి చైర్మన్

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీధర్ మరియు సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు గురువారం కలిశారు. తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలో ఈవోను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన్ను సన్మానించారు. వచ్చేనెల పలమనేరులో జరగనున్న గంగమ్మ జాతరకు టీటీడీ తరఫున సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు ఆయన్ను కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు గంగమ్మ గుడి మాజీ చైర్మన్ అమ్ములు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్బిసి కుట్టి, జగన్ మరియు జనసేన నాయకులు అరుణ్ కుమార్ తదితరులున్నారు.

'ఇంక్ ఇమాజినేషన్' మ్యాగజైన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల సిద్ధం చేసిన 'ఇంక్ ఇమాజినేషన్' మ్యాగజైన్ ను విశ్వ విద్యాలయాల ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మావతి యస్వీయూ ఆచార్యులతో కలిసి ఆవిష్కరించారు. 2023-24 సంవత్సరాల విద్యా సంవత్సరం సైన్సు కళాశాల విషయాలను ఈ మ్యాగజైన్ వివరిస్తోందని ఉపకులపతి తెలిపారు.

శ్రీసిటీ డైకిన్ ప్లాంట్‌ను సందర్శించిన డైకిన్ ఇండస్ట్రీస్ గ్లోబల్ ప్రెసిడెంట్

విశాలాంధ్ర-సత్యవేడు: డైకిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రెసిడెంట్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నౌఫుమీ టకేనాక గురువారం శ్రీసిటీలోని డైకిన్ ఇండియా తయారీ కేంద్రాన్ని సందర్శించారు. డైకిన్ ఇండియా చైర్మన్ - మేనేజింగ్ డైరెక్టర్ కె.జె.జావా ఆయనకు ఆహ్వానం పలికారు. ప్లాంట్ పనితీరుపై సమీక్ష జరిపిన టకేనాక, ప్లాంట్ నిర్వహణ, సాంకేతిక నైపుణ్యం, దీర్ఘకాలిక విస్తరణ ప్రణాళిక తదితర అంశాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా టకేనాక, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి కొద్దిసేపు సమావేశమయ్యారు. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా శ్రీసిటీ ఎదుగుదలను రవీంద్ర సన్నారెడ్డి ఈ సందర్భంగా టకేనాకకు వివరించారు. ముఖ్యంగా ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, సుస్థిరత ద్వారా ఈ ప్రాంతం యొక్క పారిశ్రామిక వృద్ధికి డైకిన్ అందించిన గణనీయమైన సహకారాన్ని ఆయన ప్రశంసించారు. శ్రీసిటీ పెట్టుబడిదారుల అనుకూల పర్యావరణ వ్యవస్థను ప్రశంసించిన టకేనాక, పారిశ్రామికవాడ స్థాయి, సామర్థ్యం, ఆధునిక మౌళిక సదుపాయాలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు శ్రీసిటీ బృందం అందిస్తున్న సహాయ సహకారాల పట్ల స్పందించిన ఆయన, శ్రీసిటీలో మరింత విస్తరించడానికి డైకిన్ ప్రణాళికలను కలిగివుందని చెప్పాడు.పర్యటన పట్ల టకేనాకకు కృతజ్ఞతలు తెలిపిన డా. సన్నారెడ్డి, ఏసి కంప్రెషర్‌లను ఉత్పత్తి చేయడానికి తైవాన్‌కు చెందిన రెచీ సంస్థభాగస్వామ్యంతో డైకిన్ ఏర్పాటు చేస్తున్న నూతన తయారీ కేంద్రం, దేశంలో ఏసీ తయారీ హబ్ గా ఎదగాలన్నశ్రీసిటీ లక్ష్యానికి మరింత బలాన్ని చేకూరుస్తోందన్నారు.మంచి పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను పెంపొందించాలన్నశ్రీసిటీ దృష్టికి సరితూగేలా సాంకేతిక, స్థానిక అభివృద్ధి ప్రాధాన్యతతోడైకిన్ పయనిస్తోందని వ్యాఖ్యానించారు.